
ప్రజాశక్తి

బుధవారం 18 డిసెంబర్ 2024

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





స్మార్ట్ బజార్ ఏర్పాటుపై సూచనలు

ప్రజాశక్తి-నెల్లూరు

మైపాడు రోడ్ సత్యనారాయణ పురం వద్ద స్మార్ట్ బజార్ ఉగాది నాటికీ ప్రారంభించాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలో మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ , మంత్రి నారాయణ, కమిషనర్ సూర్య తేజ్ సమక్షంలో మెప్మా సమీక్ష నిర్వహించారు మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ మాట్లాడుతూ ఇప్పటి వరకు మెప్మా చేపట్టిన కార్యక్రమాలను మంత్రికి వివరించారు. అనంతరం మెప్మా కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం టిట్కో ఇళ్లను సందర్శించి అక్కడ జీవనోపాధులు కేంద్రం ఏర్పాటుకు కావాల్సిన సలహాలు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో పీడీ రాధమ్మ, యస్ ఏ ఎం లు ఆదినారాయణ, శ్రీనివాసులు, ప్రభావతి టి ఈ లు అంకయ్య, సుధాకర్, కాంతయ్య, హర్షిత ఉన్నారు.



మాట్లాడుతున్న మంత్రి పి నారాయణ

ల్యాండ్ గ్రాబింగ్ చట్టంతో

భూ ఆక్రమణలకు చెక్..!

ఇన్‌ఛార్జి మంత్రి ఫరూక్

ప్రజాశక్తి -నెల్లూరు

భూ ఆక్రమణల నివారణకు పభుత్వం ల్యాండ్ గ్రాబింగ్ చట్టం తీసుకొచ్చిందని, దీనికి సంబంధించిన నిబంధనలు త్వరలో రూపొందిస్తున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్ చెప్పారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో జిల్లా మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, కలెక్టర్ ఆనంద్, ఎస్పి కృష్ణకాంత్‌లో కలిసి ఆయన రెవెన్యూ, ఇరిగేషన్, వ్యవసాయం, డ్వామా, ఆర్అండ్‌బి, పంచాయతీ రాజ్‌శాఖల పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేపట్టిన రీసర్వేలో తప్పులు, భూ కబ్జాలతో రైతులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. రైతుల పాస్‌పుస్తకాలు, హద్దురాళ్లపై జగన్ బొమ్మలు వేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. సుమారు పది లక్షల కోట్లకు పైగా అప్పులు మిగిల్చిపోయారన్నారు. ఆ అప్పులకు అసలు, వడ్డీ చెల్లించాల్సి వస్తుందని, వీటిని సరిచేసుకోవడానికే తమకు సమయం పడుతుందన్నారు. భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. ఆ సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో పరిష్కారం చూపాలని కలెక్టర్,జెసికి సూచించారు. పరిష్కారం కాని సమస్యలను నిర్దిష్ట గడువులోగా ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. తమ ప్రభుత్వం ఆర్అండ్‌బి రోడ్లపై గుంతలు లేకుండా చేయడానికి జిల్లాకు 20కోట్ల నిధులు మంజూరు చేసిందని, జనవరి 15లోగా వీటిని పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో 67కోట్లతో 1157 సిసి రోడ్డు నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు.పార్టీలో మంచి కార్యకర్తలుగా పనిచేసిన అబ్దుల్ అజీజ్‌కు, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సముచిత పదవులు ఇచ్చారన్నారు.



మాట్లాడుతున్నమంత్రి ఫరూక్

దేవాదాయ భూ సమస్యలకు పరిష్కారం: ఆనం

దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో దేవాదాయ భూసమస్యల పరిష్కారానికి కూడా సత్వర చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధిహామీ నిధుల కేటాయింపు గురించి డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌తో చర్చించామని, ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఉపాధిహామీ మిగులు నిధులను అవసరమైన ప్రాంతాలకు కేటాయిస్తామని డిప్యూటీ సీఎం చెప్పినట్లు మంత్రి ఆనం తెలిపారు. మున్సిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ కేబినెట్ ఆమోదం పొందిందని, ప్రభుత్వం నియమ నిబంధనలు రూపొందిస్తుందని, త్వరలోనే ఈ చట్టం అమలులోనికి రానున్నట్లు చెప్పారు. కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ రాళ్లపాడు రిజర్వాయర్ నుంచి రైతులకు పూర్తిస్థాయిలో నీటిని నేటి నుంచి అందించడానికి అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఇక్కడి రైతులకు 130 క్యూసెక్కులు ఇస్తే రైతుల చివరి భూములకు కూడా నీరు అందుతాయని, రిజర్వాయర్ నుంచి 80 నుంచి 100 క్యూసెక్కుల నీటిని ఇప్పటికే అందిస్తున్నామని చెప్పారు. సాగునీటి సంఘాల ఎన్నికలను విజయవంతంగా నిర్వహించామన్నారు.అటవీశాఖ భూముల గురించి వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకష్ణ మాట్లాడుతూ భూమి ఒకరి అనుభవంలో ఉంటే పాసుపుస్తకాల్లో మరొకరి పేర్లు ఉన్నాయని, ఇలాంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీలో గతంలో జరిగిన పనులు సక్రమంగా జరిగాయో లేదో విచారించి బిల్లులు మంజూరు చేయాలని డ్వామా పీడీఇని కోరారు. సూచించారు. తిరుమలమ్మపాలెం, నక్కలవాగుపై కాజ్‌వేలు నిర్మించాలని, జిల్లాలో లోలెవల్ కాజ్‌వేలపై ప్రత్యేక దష్టి పెట్టి పనులు చేపట్టాలన్నారు. కావలి ఎంఎల్ఎ దగుమాటి కష్ణారెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల గురించి గ్రామాల్లో టాంటాం ద్వారా ప్రచారం చేయాలని, నోషనల్ ఖాతాల పరిధిని ఆర్డీవో స్థాయికి తీసుకురావాలని కోరారు. ఇంకా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ రాళ్లపాడు ప్రాజెక్టు గేట్ల మరమ్మతుల వలన రైతులు తమ పొలాలకు నీరు అందక నష్టపోయారని, కేవలం లక్ష రూపాయలు ఖర్చు చేస్తే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదన్నారు. గండిపాలెం రిజర్వాయర్‌ను కూడా ముందుగా పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని కోరారు. జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ మాట్లాడుతూ జిల్లాలో 731 రెవెన్యూ గ్రామాలుండగా 232 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి చేశామన్నారు. డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, ఎఎస్‌పి శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ దేశ్‌నాయక్, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, జడ్పీ సిఇవో విద్యారమ, డ్వామా పీడీ గంగా భవాని, ఆర్అండ్‌బి ఎస్ఈ గంగాధర్, పంచాయతీరాజ్ ఎస్ఈ అశోక్‌కుమార్, డిఇఒ బాలాజీరావు, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సుబ్బారెడ్డి ఉన్నారు.

ఘనంగా ‘నుడా’ చైర్మన్ ప్రమాణస్వీకారోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ (నుడా) ద్వారా జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కషి చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్ సూచించారు. మంగళవారం నగరంలో నిర్వహించిన నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫరూక్, విశిష్ట అతిథులుగా రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి , సర్వేపల్లి, ఉదయగిరి, కావలి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాకర్ల సురేష్, దగుమాటి వెంకట కష్ణా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక సభలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఫరూక్ మాట్లాడుతూ గతంలో తాను మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రిగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో హైదరాబాద్ అభివద్ధిలో భాగస్వామిన య్యానన్నారు. అదేవిధంగా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల ద్వారా రాష్ట్రంలోని నగరాలు పట్టణాల అభివద్ధికి కృషి చేయాలన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లో జిల్లా సమగ్రాభివద్ధి సాధనే లక్ష్యంగా నుడా పనిచేయాలన్నారు. నుడా పరిధి జిల్లా అంతటా ఉన్నందున అన్ని నియోజకవర్గాల అభివద్ధి బాధ్యత నుడా చైర్మన్‌పై ఉందన్నారు. నుడా అభివద్ధికి ఏర్పాటుచేసిన మాస్టర్ ప్లాన్ ప్రకారంనగరాన్ని అభివద్ధి చేసుకోవాలన్నారు. టిడ్కో ఇళ్ల సముదాయంలో ఆలయాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో 123 మున్సిపాలిటీలు, 21 అర్బన్ అథారిటీలు ఉన్నాయన్నారు. పట్టణ జనాభా 34 శాతం వద్ధితో ఎప్పటికప్పుడు పెరుగుతుందన్నారు. అందుకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం టౌన్ ప్లానింగ్ అనుమతుల్లో ప్రజలకు అనుకూలమైన విధి విధానాలు రూపకల్పన చేస్తుందని, త్వరలోనే ఖరారు చేసి విడుదల చేస్తామన్నారు. నుడా చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఐ లవ్ నెల్లూరు నినాదంతో పరిశుభ్రమైన, సుందరమైన నగరాన్ని తీర్చిదిద్దటానికి, అదేవిధంగా జిల్లా మంత్రుల సహాయ సహకారాలతో నుడా పరిధిలోని అన్ని ప్రాంతాలను అభివద్ధి చేస్తామన్నారు. జిల్లాకు విశేష సేవలు అందించిన మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ఆనం వివేకానంద రెడ్డి, మంగమూరి శ్రీధర్ కష్ణారెడ్డి, మాగుంట పార్వతమ్మ, నాయకులు వెన్నెలకంటి రాఘవయ్య, ఉగ్గాల రాజేశ్వరమ్మ విగ్రహాలను నగరంలో ప్రతిష్టించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తొలుత నగరంలోని నర్తకి సెంటర్ నుండి రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, రూరల్ ఎమ్ ఎల్ ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఆర్ టి సి జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి తోడుగా అశేష అభిమానులు, వేలాది కార్యకర్తలు వెంట రాగా భారీ ర్యాలీ గా నుడా కార్యాలయంకు కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి చేరుకున్నారు. నగర పాలక సంస్థ కమిషనర్, నుడా విసి సూర్య తేజ నుడా చైర్మన్ గా కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి చేత ప్రమాణ స్వీకారం చేయించారు.



మాట్లాడుతున్నమంత్రి పొంగూరు నారాయణ

నందమూరి బాలకృష్ణ శుభాకాంక్షలు


చివరలో నటుడు నందమూరి బాలకష్ణ నుడా చైర్మన్‌కు ఫోను చేసి తమ శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ మంత్రుల సహకారంతో జిల్లాను మరింత అభివృద్ధి పదంలో నడపాలని శ్రీనివాసులరెడ్డికి సూచించారు. ఈ సంభాషణ అంతా మైకు ద్వారా ప్రజలందరికీ వినిపించడంతో ఒక్కసారిగా అభిమానుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.మాజీ కేంద్ర మంత్రి, టిటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పి చైర్మన్ చెంచల్ బాబు యాదవ్, మాజీ ఎం ఎల్ ఎ లు దివి శివరాం, కొమ్మి లక్ష్మయ్య నాయుడు, ఇతర టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

టిటిడి దర్శన టిక్కెట్లు ఇవ్వాలి

ప్రజాశక్తి-నెల్లూరు : తమిళనాడు టూరిజం కార్పొరేషన్ విభాగానికి తిరుమల తిరుపతి శీఘ్ర దర్శన టిక్కెట్లను కేటాయించాలని ఆ రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి రాజేంద్రన్ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మంగళవారం నెల్లూరు మంత్రి క్యాంపు కార్యాల యానికి వచ్చిన రాజేంద్రన్‌కు మంత్రులు ఆనం రామనారా యణరెడ్డి, పొంగూరు నారాయణ, ఎన్ఎండి ఫరూక్ ఘనస్వాగతం పలికారు. వేదపండితుల వేద ఆశీర్వాచనాలతో ఘనంగా సత్కరించారు. దీనిపై స్పందించిన మంత్రి ఆనం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కషి చేస్తామని చెప్పారు. కావలి, ఉదయగిరి ఎమ్మెల్యేలు దగ్గుమాటి కష్ణారెడ్డి, కాకర్ల సురేష్, ఆర్డీవో అనూష ఉన్నారు.

తూము తెరిచేందుకు నిపుణుల బృందం

ప్రజాశక్తి - లింగసముద్రం :రాళ్లపాడు ప్రాజెక్టు కుడి కాలువకు నీటి సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రాజెక్టు అధికారులు ప్రయత్నిస్తున్నారు. మంగళవారం లిఫ్ట్ ద్వారా నీటిని కాలువకి విడుదల చేసి నీటి పరిమాణాన్ని పెంచాలని అధికారులు చర్యలు చేపట్టారు. మెకానిక్ బాషా బృందం తీసుకొచ్చిన సామాగ్రితో నీటిని కాలువకు వచ్చేలా ప్రయత్నించారు. ఆయకట్టు పరిధిలో ఉన్న చివరి భూములకు నీరు అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని రైతుల కోరుతున్నారు.ప్రస్తుతం కుడికాలువకు 100 క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది.బుధవారం మరోసారి నిపుణులతో కుడి కాలువ తూము గేటును తెరిచేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. కాల్వకి వెళ్తున్న నీటితో రైతులు వరి నాట్లు వేసేందుకు ముమ్మరంగా పనుల్లో ఉన్నారు.ఆయకట్టు పరిధిలోని ప్రతి ఎకరాకి నీటిని అందించేందుకు శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నట్లు ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు.



కుడి కాలువ నుంచి నీరు వెళ్తున్న దృశ్యం

మహాసభలను జయప్రదం చేయండి : సిపిఎం

ప్రజాశక్తి - వెంకటాచలం

మండలంలోని గొలగమూడి రోడ్డు వద్ద ఉన్న సిపిఎం కార్యాలయంలో వెంకటాచలం, మనుబోలు మండలాల ఆర్గనైజింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు మాట్లాడుతూ ఫిబ్రవరిల 1,2,3 తేదీల్లో జరగనున్న సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలన్నారు. వెంకటాచలం మండలంలో అనేక సమస్యలను సిపిఎం దష్టికి వచ్చాయని ముఖ్యంగా రైతులకు యూరియా దొరకపోవడం రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అధికారులు స్పందించి రైతులకు యూరియా సకాలంలో అందేలా చేయాలని ఆయన కోరారు. గోగుల శ్రీనివాసులు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు, కటికాల వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు, తలారి దేవదానం సిపిఎం మండల ఆర్గనైజేషన్ కన్వీనర్ తుమ్మతాటి వెంకయ్య మర్డర్ కమిటీ సభ్యులు ఉన్నారు.



రిపబ్లిక్ డే ర్యాలీకి ‘ వీఎస్‌యు’ విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి -వెంకటాచలం

వచ్చే రిపబ్లిక్ డే సందర్భంగా 2025న ఢిల్లీలో జరిగే పరేడ్ ర్యాలీకి విక్రమ సింహపురి విద్యాలయ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ఎల్ తేజస్వి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య విజయ భాస్కర రావు ఫుడ్ టెక్నాలజీ విభాగంలో ఎంఎస్సీ చదువుతున్న ఎల్ తేజస్విని అభినందించారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె సునీత కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ ఆర్ మధుమతి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ బి సాయినాథ్ తేజస్వికి అభినందనలు తెలిపారు.



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల అకాల మరణం పొందిన ఇంగ్లీష్ కాంట్రాక్టు లెక్చరర్ ఛాత్రాసి భాస్కర్ రావు కుటుంబ సభ్యులకు వారి కుమార్తె,భార్య, మామగారికి,కళాశాల ప్రిన్సిపాల్ ఓరుగంటి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా మంగళవారం ఆర్థిక సాయం అందించారు. అధ్యాపక బృందం అందరితో కలిపి, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేయుచున్న ప్రిన్సిపాల్, అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది నుండి వసూలు చేయబడిన మొత్తం రూ. 3,36, 600 రూపాయలు ఫిక్స్ డిపాజిట్ వారి కూతురి పేరు మీద చేయించారు.

కేసుల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు :నగరపాలక సంస్థకు సంబంధించిన పెండింగ్ లో ఉన్నటువంటి కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మేయర్ స్రవంతి జయవర్ధన్ కార్పొరేషన్ అధికారులకు సూచించారు. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయం లో ని మేయర్ ఛాంబర్ నందు నగరపాలక సంస్థకు సంబంధించిన కోర్టు కేసులు లకు సంబంధించి లీగల్ సెల్ విభాగంతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు రంగారావు, నాగేశ్వరరావు, మేనేజర్ ఇనాయ తుల్లా, సూపరింటెండెంట్ ప్రవీణ్ పాల్గొన్నారు.

పరీక్షల నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు :నేటి నుంచి 23 తేది వరకు జిల్లాలో జరగనున్న డిపార్టుమెంట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖ అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్ తన ఛాంబర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు వారి హాల్ టికెట్‌తోపాటు ఏదైనా ఫోటో ఆధారిత ధ్రువపత్రాన్ని పరిశీలించి పరీక్షా కేంద్రంలోకి పంపించాలన్నారు.

పారిశుధ్య పనులు పర్యవేక్షణ

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు మండలం మాచవరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో సైడు కాలువలో పేరుకుపోయిన మట్టి కుప్పలను చెత్తను తొలగించడం జరిగినది. మురుగునీరు పారుదలకు ఎటువంటి ఆటంకం లేకుండా మురుగు కాలవలోని ప్లాస్టిక్ బాటిల్స్ ను రాళ్ల కుప్పలను తొలగించి కాలువలో దోమల నివారణకు ఆయిల్ బాల్స్‌ను వేసి క్రిమి సంహారాలను పిచికారి చేపించడం జరిగినది. ఈ గ్రామ కార్యదర్శి హనుమంతరావు, స్వచ్ఛభారత్ ఎమ్మార్పీ ఎం రమణయ్య పాల్గొన్నారు.

22న సమావేశం

ప్రజాశక్తి-కందుకూరు

ఈ నెల 22న ఆదివారం పట్టణంలోని సిపిఐ కార్యాలయం వద్ద జరిగే అఖిలభారత మహిళా సమాఖ్య జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలని అఖిల భారత మహిళా సమాఖ్య సభ్యులు కోరారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారుమెండా శైలజ, ఓలేటి కల్పన, కారంశెట్టి ఇందిరా, మిడసల పద్మావతి పాల్గొన్నారు.

ఎరువుల దుకాణంలో తనిఖీ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణ పరిధిలోని అన్ని ప్రైవేటు ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల షాపులను మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో గుంటూరు వ్యవసాయ కమిషనరు, డైరెక్టర్ కార్యాలయం నుండి సహాయ వ్యవసాయ సంచాలకులు పి శ్రీధర్ రెడ్డి ,సాంకేతిక వ్యవసాయాధికారి కె.సుకుమార్ మంగళవారం తనిఖీ చేశారు. ప్రవేటు డీలర్లు అందరూ షాపుల ముందు డీలర్ షాపు పేరు, లైసెన్సు నంబర్, అడ్రస్ బోర్డు చూపించాలని,తప్పనిసరిగా లైసెన్సు లో ఎరువులను సరఫరా చేసే కంపెనీల ఉత్పత్తులను ఫారం ఓ ద్వారా పొందుపరచుకోవాలని సూచించారు.



ఆశ్రమంలో పుట్టిన రోజు వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు

ఆకలితో ఉన్న వారి ఆకలి తీరుద్దాం వాళ్ళ కళ్ళల్లో ఆనందాన్ని చూద్దాం అనే నినాదంతో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారిఅన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం బొమ్మిశెట్టి బాలకోటయ్య, కామాక్షి దేవి దంపతుల జ్యేష్ట కుమారుడు చక్రధర్ గుప్తా పుట్టినరోజు సందర్భంగా వారి సోదరుడు రోహిత్ కుటుంబ సభ్యుల సహకారంతో స్వర్ణ స్వయంక్రషి మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో ఉన్న పిల్లల మధ్య కేకును కట్ చేసారు. బొమ్మిశెట్టి బాలకోటయ్య ,చక్రధర్ గుప్తా పాల్గొన్నారు.

కాలువ పనులను విస్మరించిన వైసిపి : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : రాళ్లపాడు కుడి కాలువ పనులు గత వైసిపి ప్రభుత్వం విస్మరించిందని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు.బుధవారం ఆయన మాట్లాడారు. రాళ్లపాడు ప్రాజెక్టు చివరి ఆయకట్టు వరకు నీరు అందించిన ఘనత టిడిపిదేనని ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.ఎవరు ఎన్ని అవాస్తవాలు ప్రచారం చేసిన రాళ్లపాడు చివరి ఆయకట్టు వరకు నీరు అందించే బాధ్యతను ఒక రైతు బిడ్డగా తాను తీసుకుంటానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రైతులకు భరోసానిచ్చారు.



పెన్షనర్ల సమస్యలపై ఉద్యమం

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రస్తుత ప్రభుత్వాలు పెన్షన్ విధానాన్ని ఎత్తివేయాలని ప్రయత్నిస్తుందని, ఆదిశగా అడుగులు సైతం వేస్తుందని, ఈ నేపథ్యంలో పెన్షనర్లు అందరూ సంఘటితంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం స్థానిక భక్తవత్సలనగర్ ప్రాంతంలో పెన్షనర్ల సంక్షేమ భవనంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్ సీనియర్ నాయకులు బాబురెడ్డి మాట్లాడారు. సీనియర్ పెన్షనర్లను సన్మానించారు.. జిల్లా ట్రెజరీస్ అకౌంట్స్ అధికారి డి.గంగాద్రి, అసిస్టెంట్ ట్రజరీ అధికారి ఎస్‌కె అహ్మద్, ప్రధాన కార్యదర్శి ఎస్‌పివిఎస్ మూర్తి , కోశాధికారి జె.హజరత్తయ్య, డి.గోపాల్, ఉపాధ్యాక్షులు వీరేంద్రనాద్, సిహెచ్ రఘునాద్, ఎన్.శ్రీనాద్ పాల్గొన్నారు. ప్రభుత్వ ,ఆరోగ్య విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం నగరంలోని టౌన్‌హాల్‌లో నిర్వహించిన గౌరవాధ్యక్షులు డాక్టర్ కేఈసి విద్యాసాగర్ జిల్లా అధ్యక్షులు ఏ హరిబాబు జిల్లా జనరల్ సెక్రెటరీ కల్పం శ్రీనివాసులు హాజరై మాట్లాడారు.ఇంకా జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ కేఇసి విద్యాసాగర్, జిల్లా జనరల్ సెక్రెటరీ కల్పం శ్రీనివాసులు మాట్లాడారు

ముగిసిన శిక్షణ తరగతులు

ప్రజాశక్తి -గుడ్లూరు :మండలంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేయాలని ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు సర్పంచులు, కార్యదర్శులకుసూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 12 నుంచి 17 వరకు మండలంలోని గ్రామాల సర్పంచులు కి కార్యదర్శి లాకు సచివాలయం ఉద్యోగులకి దశలవారీగా శిక్షణ తరగతులు నిర్వహించారు. మంగళవారం ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడారు. డి ఎల్ పి ఓ కష్ణమోహన్ తాసిల్దార్ జి స్వర్ణ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాగర్ ఏపిఎం చిన్నబాబు ఏపీవో అబ్దుల్లా ఉన్నారు.

ఇంధన పొదుపు వారోత్సవాలు

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యుత్ ను వధా చేయకుండా పొదుపుగా వాడి భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జాయింట్ కలెక్టర్ కె.కర్తీక్ పేర్కొన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా మంగళవారం విద్యుత్ అధికారులు, సిబ్బంది విద్యుత్ భవన్ నుండి కస్తూర్బా కళాక్షేత్రం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ ఐఎఎస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గారు మాట్లాడుతూ విద్యుత్ వినియోగంపై అభివద్ధి ఆధారపడి ఉంటుందని,మానవ జీవితంలో విద్యుత్ నిత్యావసర వస్తువుగా ఉందన్నారు. విద్యుత్తును అవసరం లేకపోయినా వాడుకోరాదని, అవసరమైన సమయంలో మాత్రమే లైట్లు, ఫ్యాన్లు, ఏసిలు వినియోగించాలన్నారు. సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ ,సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళీ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ శేషాద్రి బాలచంద్ర ,సోమశేఖర్ రెడ్డి , శ్రీధర్ ,పరందామయ్య , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అకౌంట్స్ ఆఫీసర్స్,అసిస్టెంట్ ఇంజనీర్స్,అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి :ఎపి రైతు సంఘం

ప్రజాశక్తి - లింగసముద్రం :గేటు మరమ్మత్తులు చేసేదాకా, ప్రాజెక్టు రైతులకు సాగునీరందించాలంటే 100 హార్స్ పవర్ 4 మోటార్లు పెట్టి లిఫ్ట్ ద్వారా కాలువకు నీళ్లు వదిలి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి.శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు రోజుల నుండి నీటి కోసం రోడ్డెక్కిన రైతన్నలకు అండగా, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం కందుకూరు నియోజకవర్గం నాయకులతో కూడిన బృందం విరిగిపోయిన గేట్లను పరిశీలించి చినపవని,సాయి పేట,కొత్తపేట,పెద్దపవని గ్రామాల రైతులతో మాట్లాడింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి శ్రీరాములు మాట్లాడుతూ అధికారులు ముందుగానే, జాగ్రత్తలు తీసుకొని ఉంటే, ఈ పరిస్థితి వచ్చేది కాదని ఇది నిర్వహణ లోపమేనన్నారు. ఇప్పుడు విడుదల చేసిన 100 క్యూసిక్కులు ఏమాత్రం కూడా సరిపోవని,యుద్ధ ప్రాతిపదికపై రాళ్లపాడు రైతాంగానికి నీరు అందించడం కోసం ప్రభుత్వం అధికారులు కదిలి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బృందంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు జి వి బి కుమార్,ఎస్ డి గౌస్ బాషా,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దువ్వూరి జాను, రైతు సంఘం నాయకులు డిఎం రాయుడు ఉన్నారు



అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు :గిరిజన గురుకుల పాఠశాలల్లో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గాంధీ బొమ్మ సెంటర్ లో బిక్షాటన చేపట్టారు. గత నెల రోజులకు పైగా గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న టీచర్ల సమ్మె పోరాటంలో భాగంగా జిల్లాలోని టీచర్లు వినూత్న రీతిలో మంగళవారం “ బిక్షాటన కార్యక్రమం “ నిర్వహిస్తూ ప్రభుత్వానికి తమ నిరసన తెలిపారు. ముందుగా తొలుత స్వతంత్ర పార్క్ వద్ద నుండి ర్యాలీ గా నినాదాలు చేస్తూ గాంధీ బొమ్మ సెంటర్ వరకు నిరసన ర్యాలీ, అనంతరం గాంధీ బొమ్మ సెంటర్ లో నిరసన ధర్నా నిర్వహించారు గిరిజన గురుకుల పాఠశాలల టీచర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కేవీ రమణ, జిల్లా నాయకులు ఎం.బుజ్జమ్మ మాట్లాడారు. ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. యూనియన్ అధ్యక్షులు తార, నాయకులు శ్రీనివాసులు, సునీల్,క్రిష్ణ, ప్రదీప్, శ్రీనివాస రావు,శివయ్య,మహమ్మదా,రాజ్యలక్ష్మి, సుభహాని పాల్గొన్నారు.

ఉద్యోగి బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-నెల్లూరు

ఒంగోలు నగర పాలక సంస్థ నుంచి పని సర్దుబాటులో భాగంగా వచ్చిన జి.అర్చిత, అసిస్టెంట్ ఇంజనీర్ (ఎన్విరాన్మెంటల్) నెల్లూరు నగరపాలక సంస్థలో బాధ్యతలను స్వీకరించారు. ఈ మేరకు ఆమె మంగళవారం కమిషనర్ సూర్యతేజను క్యాంపు కార్యాలయంలో మార్యాదపూర్వకంగా కలిశారు.

పలుచోట్ల ‘పొలం పిలుస్తోంది..!



తోటపల్లి గూడూరులో..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఎరువుల వినియోగంపై అవగాహన కలిగి వుండాలని మండల వ్యవసాయాధికారి వివి శిరీష రాణి పేర్కొ న్నారు. మంగళవారం తోటపల్లిగూ డూరు మండలం మాచర్లవారి పా లెం, అనంతపురం గ్రామాలలో పొ లం పిలుస్తుంది కార్యక్రమాలు జరి గాయి. ఈ సందర్భంగా ఎంఏఓ శిరీ ష రాణి ఎరువులు, పురుగు మం దుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ వ్యవసా యాన్ని లాభసాటిగా మార్చుకునేం దుకు రసాయనిక ఎరువులు వాడ కం తగ్గించాలని సూచించారు. నా రు మడులలో నారు పీకే వారం రో జులు ముందు సెంటు నారుమడికి 160 గ్రాములు చొప్పున కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు చల్లుకోవాలని తెలిపారు. రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని శిరీష రాణి స్పష్టం చేశారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం గు రించి అవగాహన కల్పించారు. బ్యాంకు రుణం తీసుకోని రైతులు ఎకరాకి 168 రూపాయలు వరి పం టకు ప్రీమియం చెల్లిస్తే పంట బీమా వర్తిస్తుందని ఆమె తెలిపారు. డిసెం బర్ 31వ తేదీ లోపు వరి పంటను బీమా చేసుకునేందుకు ప్రభుత్వం గ డువు నిర్దేశించందని ఎంఏఓ చెప్పా రు. అందరు రైతులు ఈ అవకాశా న్ని సద్వినియోగం చేసుకోవాలని శి రీష రాణి కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకు లు, రైతులు పాల్గొన్నారు.

గుడ్లూరు రూరల్ :మంగళ వారము గుండ్లపాలెం చేవూరు , గుడ్లూరు-2 రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిం చారు. రైతులకు పలు సూచనలు చేవారు. గ్రామ సర్పంచులు, నాయకులు గ్రామ వ్యవసాయ సహాయకులు పి .సుధారాణి , కె . సౌభాగ్యవతి ఉన్నారు.



గుడ్లూరు రూరల్లో..

బీద గిరిధర్ నియామకం



ప్రజాశక్తి-అల్లూరు : పైడేరు సప్లయి ఛానెల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షునిగా టిడిపి నాయకులు బీద గిరిధర్ ఎంపికయ్యారు. మండలంలో 14వ తేదిన నిర్వహించిన ఎన్నికల్లో 12 ప్రధాన కాలువలకు ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేయగా ఒక్కో సాగునీటి సంఘానికి 12 మంది డైరక్టర్లు ఏకగ్రీవంగా ఎంపికలు జరిగాయి. వీటిలోనుండి ప్రెసిడెంట్లుగా ఎంపికయిన వారు కలసి నేడు నిర్వహించిన సాగునీటి సంఘాల అధ్యక్ష,ఉపాధ్యక్ష ఎంపికలో అధ్యక్షునిగా బీద గిరిధర్, ఉపాధ్యక్షుని గా మేడా కృష్ణారెడ్డిలను ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ ప్రక్రియలో అధ్యక్ష, ఉపాధ్యక్షులకు సంబంధిత ఎంపిక పత్రాలను ఎన్నికల అధికారులు వరప్రసాద్, జ్యోతిర్మయి అందజేశారు.

రాజగోపాల్‌రెడ్డి నియామకం



ప్రజాశక్తి-కోవూరు : కోవూరు సదరన్ చానెల్ డిస్ట్రిబ్యూ టరీ కమిటీ నూతన పాలకవర్గం ఎంపిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. ఈ ఎన్నికకు ఎన్నికల అధికారిగా ఆర్ డబ్ల్యుఎస్ ఎఇఇ డి.వెంకట రమణ వ్యవహరించారు. సదరన్ చానెల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీకి సంబంధిచి మొత్తం 10 సాగునీటి సంఘాల అధ్యక్షులు ఈ ఎన్నికల్లో పాల్గొన్నారు. కోవూరు సదరన్ చానెల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షునిగా ఇనమడుగు నీటి సంఘం అధ్యక్షుడు జెట్టి రాజగోపాల్‌రెడ్డి పేరును సమావేశంలో నీటి సంఘాల అధ్యక్షులు ప్రతిపాదించారు. ఉపాధ్యక్షునిగా రేబాల నీటి సంఘం అధ్యక్షుడు ఎన్.రమణారెడ్డి పేరును ప్రతిపాదించారు. గెలుపొందిన వీరికి ఆయన ధృవీకరణ పత్రాలందజేశారు.

డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ఎన్నిక



ప్రజాశక్తి-బిట్రగుంట : సోమశిల ప్రాజెక్టు పరిధిలోని కావలి కెనాల్ రీచ్-1 డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్‌గా కండ్లగుంట మధుబాబు నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం బోగోలు మండల పరిషత్ కార్యాలయంలో కావలి నియోజకవర్గం సోమశిల ప్రాజెక్ట్ పరిధిలోని కావలి కెనాల్ రీచ్-1 డిస్ట్రిబ్యూటర్ కమిటీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికకు ఒకేఒక్క నామినేషన్ దాఖలవడం ఎవరూ పోటీలో లేకపోవడంతో చైర్మన్‌గా మధుబాబు నాయుడు, ఉపాధ్యక్షులుగా పులి శీనయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఎస్.అశోక్ ప్రకటించారు. ఈ సందర్భంగా కావలి కెనాల్ రిచ్-1 డిస్ట్రిబ్యూటర్‌గా ఎన్నికైన చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు మాట్లాడుతూ ఎంఎల్‌ఎ కావ్య కృష్ణారెడ్డి ఆశీస్సులతో ఆయన ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో ఆయకట్టును విస్తరీకరణ చేయడంలో కానీ, కాలువల పనితీరులో కానీ, నీటి నిర్వహణలో కానీ, కావలి కాలువ అభివృద్ధికి తమవంతు కృషి చేయడంతో పాటు రైతులందరికీ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికల పరిశీలకులుగా చేజర్ల తహశీల్దార్ వి.మురళి, జిల్లా నోడల్ అధికారి ఎస్.నారాయణయ్య వ్యవహరించారు. బోగోలు పంచాయతీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర, యర్రం వెంకటేశ్వర రెడ్డి, గోచి పాతల సంజయ్, ఎస్‌డి సుభాని, పేరం వెంకటేశ్వర్ రెడ్డి, ఎన్నా బత్తిన రమణయ్య, రమేష్ రెడ్డి, డిస్ట్రిబ్యూటరీ కమిటీ సాగునీటి సంఘం అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.

పాశం శ్రీహరిరెడ్డి నియామకం



ప్రజాశక్తి-విడవలూరు : ఈస్ట్రన్ ఛానల్2 డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా విడవలూరు మండలం టిడిపి సీనియర్ నాయకుడు పాశం శ్రీహరిరెడ్డి మంగళవారం ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈస్ట్రన్ ఛానల్ 2 డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా నియమించిన ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆనంను కలిసిన సాగునీటి సంఘం సభ్యులు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని ఆత్మకూరు సాగునీటి సంఘం నూతన అధ్యక్షుడు మాదాల మస్తాన్ నాయుడు, సభ్యులు మంగళవారం నెల్లూరు లోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ విజయానికి దోహదం చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయానికి సహకరించిన కూటమి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పట్టణ టిడిపి అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, మున్సిపల్ కౌన్సిలర్ మాదాల శ్రీనివాసులు నాయుడు, గుండాల బుజ్జిరెడ్డి, రమణారెడ్డి, కొప్పోలు చిన్నపరెడ్డి, ఓల్లూరు వెంకట రమణారెడ్డి పాల్గొన్నారు.

అధికారులకు శిక్షణ



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, మండలస్థాయి అధికారులు, పంచా యతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు రెండవ రోజు మంగళవారం కొనసాగాయి. ఈ కార్యక్రమానికి ఎపి ఇన్స్టిట్యూట్ రూరల్ డెవలప్‌మెంట్ పంచాయతీ రాజ్ విభాగం గ్రామ పరిశీలకులు ఎ.ధనుంజయ పలు అంశాల గురించి అవగాహన కల్పించారు. ఎంపిడిఒ బజాక్‌ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామాలలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలైన ఎస్ డబ్ల్యుపిసి షెడ్లను వినియోగంలోకి తీసుకురావాలని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. డివిజనల్ పంచాయతీ అధికారి డి.నారాయణ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

పర్యటన విజయవంతం చేయాలి



ప్రజాశక్తి-ఉదయగిరి : నియోజకవర్గంలోని నాలుగు మండలాల మాదిగలు గ్రామస్థాయి నుండి ఉద్యమంలో భాగస్వామ్యంతో మంద కృష్ణమాదిగ జిల్లా పర్యటన విజయ వంతం మాదిగ విద్యార్థులు, మహిళలు, యువత వేలాదిగా సభకు తరలి వచ్చే విధంగా సిద్ధంగా కావాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఎబిఎం చర్చి ఆవరణంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని సీనియర్ నాయకులు బెజవాడ బాలగురవయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఉదయగిరి నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు ఇన్‌ఛార్జులను ను దుత్తలూరు మండల ఇన్‌ఛార్జులుగా యర్రవరపు రమణయ్య మాదిగ, కోవెల్లూరి బాజి అర్జున్ మాదిగ, సీతారామపురం మండల ఇన్‌ఛార్జులుగా బెజవాడ బాల గురవయ్య మాదిగ, కో ఇన్‌ఛార్జీ కొండలరావు కిరణ్ మాదిగ, గొల్లపల్లి రమేష్ మాదిగ, ఉస్మేపల్లి గురవయ్య మాదిగ, ఉదయగిరి మండల ఇన్‌ఛార్జులుగా గొల్లపల్లి మోహన్ మాదిగ, కో ఇన్‌ఛార్జీ గొల్లపల్లి వెంకటేష్ మాదిగ, కె.అజయ్ కుమార్, వరికుంటపాడు మండల ఇన్‌ఛార్జులుగా గంగుల సింహాద్రి మాదిగ, కో ఇన్‌ఛార్జీలు ఐక్యా శ్రీను మాదిగ, తాతిపూడి మోసె మాదిగలను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తాతిపూడి దేవిడ్ మాదిగ, గున్న బాబు మాదిగ, సింహం బొజ్జయ్య మాదిగ, ఎప్పల్లి తిరుపతి మాదిగ పాల్గొన్నారు.

ఘనంగా పెన్షనర్ల దినోత్సవం



ప్రజాశక్తి-కావలి : కావలి తాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సర్వసభ్య సమావేశం ఆలిండియా పెన్షనర్స్ డే నిర్వహించారు. సమావేశంలో గతసంవత్సర కాలంలో జరిగిన కార్యక్రమాలు కార్యదర్శి నివేదిక రూపంలోనూ, జమ ఖర్చులు, ఆర్థిక నివేదిక రూపంలోనూ ప్రవేశ పెట్టబడి ఆమోదం పొందించారు. పెన్షనర్లకు ఇటీవల నిర్వహించబడిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. 75 సంవత్సరాలు నిండిన 20మంది పెన్షనర్లకు సన్మానం చేశారు. సమావేశానికి ముఖ్య అతిథిగా డి.ఎస్.పి. శ్రీధర్ హాజరై విజేతల కు బహుమతి ప్రదానం చేశారు. పెన్షనర్లకుండవలసిన ప్రసంగిస్తూ పెన్షనర్లు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఒత్తిడి లేకుండా ఉండాలన్నారు. సమావేశానికి 200మంది హాజరయ్యారు. అధ్యక్షుడు రమణయ్యతోపాటు సహాధ్యక్షుడు రవికుమార్, కార్యదర్శి ఆదిశేషులు, ట్రెజరర్ వెంకయ్యలతోబాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. సభకు జయప్రదం చేసినందుకు సభ్యులకు అధ్యక్షుడు ధన్యవాదాలు తెలియజేశారు.

సర్వే పరిశీలన



ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలో జరుగుతున్న ఎంఎస్ఎంఇ సర్వేను మంగళవారం ఇ.పి.ఆర్‌డి నాగూర్‌వల్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నస్థాయి నుండి పెద్దస్థాయి వరకు ఉండే దుకాణాలను వివిధరకాల సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు ఆయన తెలిపారు. వారికి భవిష్యత్తులో బ్యాంకు రుణాలు వచ్చే అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

నిందితులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కావలి : జలదంకి గ్రామంలో రాత్రి 8గంటల సమయంలో తమ ఇంట్లో ఎవరూ లేని సమయంలో అమ్మగారిని సయ్యద్ రసూల్ సాహెబ్, బీబీజాన్‌పై దాడి చేసి భయభ్రాంతులకు గురిచేసిన ముద్దాయిలపై చర్యలు తీసుకోవాలని పోలీసులు చర్యలు చేపట్టాలని బాధితుడు ఖాజా రహంతుల్లా పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆయన తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభల జయప్రదానికి పిలుపు



మాట్లాడుతున్న కె.అజయ్‌కుమార్



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

నెల్లూరులో ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.అజయ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు తిరుమల దయాకర్, టివిబి ప్రసాద్ పిలుపునిచ్చారు. సిపిఎం కార్యాలయంలో ఇందుకూరుపేట మండల జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విశిష్ట అతిథులు మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర మహాసభలకు జిల్లా వేదిక కానున్నదని, ఈ మహాసభల్లో కేంద్రంలోని బిజెపి మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా, రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీల వైఖరిపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకున్నా మన్నారు. ఈ మహాసభ సందర్భంగా ఫిబ్రవరి 3న ఆత్మకూరు బస్టాండ్ నుండి విఆర్‌సి వరకు భారీ ప్రదర్శన అనంతరం బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.ఎ బేబీ, బి.వి. రాఘవులు పాల్గొంటారన్నారు. అనంతరం సిపిఎం జిల్లా నాయకులు ఆర్.నగేష్ మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పార్టీ అనేక ఆందోళన కార్యక్రమాలను నిర్వహించిందని, కృష్ణపట్నం పోర్ట్ కంటైనర్ టెర్మినల్ తరలింపుకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నదని, కోవూరు సుగర్ ఫ్యాక్టరీ పునర్ వైభవం తీసుకునే రావడానికి పాలకులు చిత్త శుద్ధితో పనిచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు మారిబోయిన రాజా, ఆటో యూనియన్ నగర కార్యదర్శి మురళి, సిపిఎం సీనియర్ నాయకులు సిద్దవరపు ప్రభాకర్‌రెడ్డి, కోనేటి వెంకయ్య, ఇందుకూరుపేట ఆటో యూనియన్ స్టాండ్ అధ్యక్ష, కార్యదర్శులు వాసు, దయా సాగర్, మనోహర్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : నెల్లూరు నగరంలో ఫిబ్రవరి 1, 2, 3వ తేదీల్లో సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని అందుకు సంబంధించిన ఆహ్వాన సంఘం కరపత్రాలను మంగళవారం సిపిఎం ఆఫీసులో సిపిఎం నాయకులు విడుదల చేశారు. అనంతరం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ పోరాటాల పురిటి గడ్డ భారతమాత ముద్దుబిడ్డ పుచ్చలపల్లి సుందరయ్య, డాక్టర్ రామచంద్రారెడ్డి, జక్కా వెంకయ్య, డాక్టర్ జెట్టి శేషారెడ్డి లాంటి యోధులు జన్మించిన ఈ గడ్డపై 47 సంవత్సరాల తరువాత రాష్ట్ర సిపిఎం మహాసభలు జరగబోతున్నాయని ఇది మనందరికీ గర్వకారణమన్నారు. ఈ జిల్లాలో అక్షరాస్యత, సారా వ్యతిరేక ఉద్యమం, వ్యవసాయ కార్మిక రైతాంగ పోరాటాలు పెద్ద ఎత్తున జరిగిన చరిత్ర ఉందని ప్రజాకార్మిక సమస్యలపై అలుపెరగని పోరాటాలు జరుగుతున్నాయని భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నిర్మించేందుకు ఈ మహాసభలు తోడ్పడతా యన్నారు. ఫిబ్రవరి నెలలో జరిగే సిపిఎం మహాసభ లకు ప్రజలు ఆర్థికంగా తోడ్పాటు అందించి, మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎస్.వెంకయ్య, పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, జి.మధుసూదనరావు, డివైఎఫ్ఐ నాయకులు జి.మణి పాల్గొన్నారు.

40శాతం సబ్సిడీపై డ్రోన్ సరఫరా

ప్రజాశక్తి-వరికుంటపాడు



మండలం లోని తిమ్మారెడ్డి పల్లి, వరి కుంటపాడు గ్రామాల్లో మంగళ వారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి వసమా రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి, మినుము, శనగ పంటలను సందర్శించి రైతులు చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను తెలియజేశారు. వరిలో ఆశించే పలు తెగుళ్ల నివారణకు సుడోమోనాస్ జీవ శిలీంద్ర నాశిని పిచికారి చేసుకోవాలని తెలిపారు. మినుము పంటలో బూడిద తెగులు నివారణకు ఎకరానికి 400 మిల్లీలీటర్ల 'హెక్సాకోనజోల్' మందును నీటితో పిచికారి చేయాలని తెలిపారు. ఫెంగల్ తుపాను ప్రభావంతో నష్టపోయిన శనగ రైతులకు 80శాతం సబ్సిడీపై విత్తనాలు అందజేసి పోతున్నట్లు తెలిపారు. అలాగే రూ.10లక్షల విలువ చేసే డ్రోన్ యంత్రాన్ని 40శాతం సబ్సిడీపై తీసుకోవడానికి ఆసక్తి ఉన్న రైతులు ఈ సదుపాయాన్ని వినియోగించు కోవాలన్నారు. 50శాతం బ్యాంకు నుంచి రుణ సదు పాయం కూడా అందుతుందని కాబట్టి ఆసక్తి ఉన్న రైతు గ్రూపు ముందుకు వచ్చినట్లయితే వారికి రెండు వారాల డ్రోన్ శిక్షణ ఉచితంగా కల్పించి సర్టిఫికెట్ కూడా మంజూ రు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట



మాట్లాడుతున్న మారుబోయిన రాజా

నెల్లూరు జిల్లా ఆటో కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఇందుకూరు పేట మండలం 6వ మైలు యాగర్ల కూడలిలో ఆటో కార్మికులకు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మారుబోయిన రాజా, కొంగాల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో కార్మికులు ఉన్నతమైన చదువులు చదువుకుని ఉద్యోగ భద్రత లేక ప్రభుత్వాలపై ఆధారపడకుండా ఆటో కార్మికులుగా జీవనం కొనసాగిస్తున్నారని, అయితే పోలీసు, ఆర్‌టిఏ, ఫైనాన్స్ వేధింపులు అధికమవుతున్నాయన్నారు. ఈ రంగంపై ఆధారపడి జీవించే ఆటో, ట్రాన్స్‌పోర్ట్ రంగ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఇల్లు లేని ఆటో డ్రైవర్లకు ప్రతి మండలంలో డ్రైవర్ కాలనీ ఏర్పాటు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, ప్రభాకర్ రెడ్డి, ఇందుకూరుపేట ఆటోస్టాండ్ అధ్యక్ష, కార్యదర్శులు దయాసాగర్ వాసు, మనోహర్, నరసింహ, డీజే మల్లి, బాల పెంచలయ్య, నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశిన వరకరాయ్యాల, కోమటిక స్టాండ్ కార్యదర్శి నివాస్, శివ, స్టాండ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలకు ముకేశ్వరీ ఎంపిక

ప్రజాశక్తి-కావలి



కావలి మినీ స్టేడియం లో 15వ తేదీ ఉమ్మడి నెల్లూరు జిల్లా కబడ్డీ అసోసియేషన్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా జట్టుకు శ్రీ మేధా జూనియర్ కళాశాల విద్యార్థిని అవుల ముకేశ్వరీ ఎంపికైంది. ఆమెను కళాశాల కరస్పాండెంట్ పి.జానకిరామ్, డైరెక్టర్ ప్రిన్సిపల్ ఎన్.లోకేష్, పిడి జి.వి.మణి, అధ్యాపక బృందం అభినందించారు.

రోడ్లకు మరమ్మతులు



ప్రజాశక్తి-కావలి : కావలి పురపాలక సంఘ పరిధిలోని 3, 5, 6, 8, 9, 27, 28, 39, 40 వార్డుల్లో రోడ్లపై ఉన్న గుంతలు మరమ్మతులను మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ చేపట్టారు. అదేవిధంగా పురపాలక సంఘం పరిధిలో మిగిలిన వార్డులలో ఉన్న గుంతలకు మరమ్మతులు త్వరలోనే పూర్తిచేస్తామని తెలియజేశారు.

గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి కె.వేణుగోపాల్

గంజాయి విక్రయించినా.. అక్రమ రవాణా చేసినా.. సేవించినా.. కఠిన చర్యలు తప్పవని ఆత్మకూరు డి.ఎస్.పి కె.వేణుగోపాల్ హెచ్చరించారు. మంగళవారం ఆత్మకూరు డివిజన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపారు. ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు డిఎస్పి వేణుగోపాల్ ఆధ్వర్యంలో సిఐ గంగాధర్ తన టీమ్‌తో కలిసి స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు దాడులు నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోనిపంపువీధి పోలీస్ సమీపంలో మంగళవారం పాడుబడిన ఓ పాఠశాల ఆవరణంలో కొందరు గంజాయిని సిగరెట్లలో కూర్చి చిలుముల ద్వారా సేవిస్తున్న విషయం తెలుసుకొని సిఐ జి.గంగాధర్, ఎస్‌ఐలు షేక్.జిలాని, సాయిప్రసాద్ తమ సిబ్బందితో కలిసి దాడి చేసి కొందరిని అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా ఆత్మకూరుకు చెందిన ఉదయగిరి వెంకటేశ్వర్లు వద్ద గంజాయి కొనుగోలు చేసినట్లు తెలిపారు. అనంతరం పోలీసులు వారిని ఆధారంగా కేసును పూర్తిస్థాయిలో విచారణ చేయగా మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లికి చెందిన షేక్.మీరావలీ, దొడ్డోజు పరబ్రహ్మచార్యులు తూర్పు గోదావరి జిల్లా దారకొండ నుంచి గంజాయిని మోటర్ బైక్‌ల ద్వారా అక్రమ రవాణా చేసి నెల్లూరులో ఆత్మకూరులో పలువురికి విక్రయిస్తున్నట్లు తెలుసుకు న్నారు. దాంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి చిన్న ప్యాకెట్లు రూపంలో మార్చి విక్రయిస్తున్న ఉదయగిరి వెంకటేశ్వర్లు, బల్లి బాలాజీ, షేక్.ముస్తఫాలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద కొనుగోలు చేసి సేవిస్తున్న ఉప్పు విజయ్, పెండెం వెంకట్, భవాని, గోవింద్, పానం హేమంతలను అదుపులోకి తీసుకున్నట్లు డిఎస్పి వివరించారు. కేసులో మొత్తం 9మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి మూడున్నర కేజీ గంజాయి, రెండు మోటారు సైకిళ్లు, ఒక డిజిటల్ కాటాను గంజాయి తాగే చిలుములను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ ముఠాను పట్టుకోవడంలో కృషి చేసిన సిఐ, ఎస్‌ఐలను సిబ్బందిని అభినందించారు. ఎక్కడైనా గంజాయి విక్రయిస్తున్న సేవిస్తున్న పోలీసులకు సమాచారం వారు అన్నారు. రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నట్లు ఈ కేసుల్లో అరెస్టయ్యే వారిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామని వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది కె.శ్రీనివాసులు రెడ్డి, కేశవ నారాయణ, తదితరులున్నారు.

అంత్యోదయకార్డులు మంజూరు చేయాలి

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలో నిరుపేద లైన ఎస్‌సి ఎస్‌టి బిసి ముస్లిం మైనారిటీలకు అంత్యోదయ రేషన్ కార్డులిచ్చి వారిని ఆదుకోవాలని మండల సీనియర్ కాంగ్రెస్ నేత వేము హరిబాబు డిమాండ్ చేశారు. ఆయన ఆధ్వర్యంలో మంగళవారం మండల డిప్యూటీ తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. దినసరి కూలీలు తక్కువగా ఉండడం నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోవడం మమ్మల్ని రెండు పూట్ల భోజనానికే పరిమితమయ్యారనిన తెలిపారు. అధికారులు తక్షణమే పరిశీలించి అంత్యోదయ రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరారు.

నోయెల్‌రాజ్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి



సరుకులు అందజేస్తున్న సభ్యులు

కావలి పట్టణం కచ్చేరి మిట్టలోని మీకోసం స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో అమెరికా నివాసి కట్టా నోయిల్ రాజ్ పుట్టినరోజు వేడుకలను బ్లెస్డ్ హోమ్ విద్యార్థినుల మధ్య ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చేవూరు చిన్న, దిలీప్ కుమార్ రాయపాటి, మీకోసం సంస్థ కో-ఆర్డినేటర్ డేనియల్ బాబ్జి, రావులకొల్లు శివ, శ్రీకాంత్, శ్రీనివాసులు, అడ్వకేట్ శివ, శైలజ, నిహారిక, వరలక్ష్మి, కష్ణ, పల్లవి, తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర పాలనపై శిక్షణ



ప్రజాశక్తి-ఉదయగిరి : సుస్థిర పాలనపై పంచాయ తీల సర్పంచులకు, కార్యదర్శులకు సచివాలయ సిబ్బందికి మొదటి రోజు శిక్షణలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ అప్పాజీ, ఎపిఎం ఖాజా రహంతుల్లా పంచాయతీ రాజ్ ఎఇ శ్రీనివాసరాజు, జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు అందరి ఉపాధి, ఆరోగ్య భద్రత, సామాజిక భద్రత ప్రతి ఒక్కరికీ కల్పించాలని, 9రకాల అంశాలపై శిక్షణ ఇచ్చారు. 2030 నాటికి మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రజలకు సుస్థిర పాలన అందించేలా ప్రణాళికలు రచించినట్లు వారు తెలిపారు. శిక్షణ అనంతరం గ్రామాలలో సిబ్బంది సమగ్రంగా సర్వే చేపడతార న్నారు. ఈ సర్వేలో శిక్షణలో ఇచ్చిన గ్రామా ల్లోని ప్రజల ఆర్థిక పరిస్థితులు గ్రామాల పంచాయతీ అభివృద్ధి కుటుంబాల ఆర్థిక పరిస్థితులు అందిన పథకాలు వివరాలు సేకరించి మరింత అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికలు రూపొందించడానికి ఈ సర్వే ఉపయోగపడుతుంద న్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి, సర్పంచ్‌లు మొంద్రు తిరు పతి, సత్తెనపల్లి వరలక్ష్మి, ఇఒఅండ్‌పిఆర్‌డి కరిముల్లా, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

ఆగని చికెన్ వ్యర్థాల రవాణా



ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : మండలంలో చికెన్ వ్యర్థాల రవాణాను ఆపాలని కోవూరు ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గట్టిగా చేపల గుంట యజమాను లకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ వాటిని పెడచెవిన పెట్టారు. దాంతో బుచ్చిరెడ్డిపాలెం మండలంలో చికెన్ వ్యర్థాలు రవాణా జోరుగా సాగుతుంది. మండలంలోని కాగులపాడు గ్రామంలో మంగళవారం అక్రమంగా చేపల గుంతలకు చికెన్ వ్యర్థాలను వేశారు. ఈ సమాచారం అందుకున్న స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఎస్‌ఐ సంతోష్ రెడ్డి సంఘటన స్థలాన్ని చేరుకుని మినీ లారీ, మినీవ్యాన్‌లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఆక్వాసాగు రైతులు చికెన్ వ్యర్థాలు చేపల గుంతలకు వేస్తున్నారని తెలిపారు. చికెన్ వ్యర్థాలు వేసి సాగు చేస్తున్న ఆక్వా రైతులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పలుచోట్ల 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : మండలంలోని మహిమలూరు, రామస్వామిపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి కె.కిషోర్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా రైతులకు ఎరువుల యాజమాన్యంపై ఖర్చులు తగ్గించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ వెంకటలక్ష్మి ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో ఎంపిఇఒ షేక్ నవాజ్, విఎఎ షేక్ బీబీ, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలోని గుంపర్లపాడు, వేల్పులగుంట గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి టి.రజిని ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మినుము, వరి పైర్లలో ఎలాంటి సమగ్ర సస్యరక్షణ చర్యలు తీసుకోవాలో వివరించారు. ఎఇఒ కె.చిరంజీవి, విఎఎలు, ఎం.శ్రీనాథ్, జి.హేమంత్, రైతులున్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : గండిపాలెం, గుడినరవ గ్రామాల్లో వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ పాల్గొని పొలం పిలుస్తుంది కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన క్షేత్రస్థాయిలో వరి పంటను పరిశీలించారు. ఉల్లికోడు ఆకుముడత ఉధృతంగా ఉండటం గమనించి దానిపై సస్య రక్షణ చర్యలు పాటించాలని రైతులను కోరారు. అదే విధంగా కొన్ని సలహాలు సూచనలు క్షేత్రస్థాయిలో వివరించారు.

ప్రజాశక్తి-కోవూరు : ప్రస్తుత సీజన్లో వ్యవసాయం సాగు చేసే రైతులు వ్యవసాయ శాఖ సలహాలు సూచనలు పాటించి ఎరువులు, పురుగుమందులు వాడుకోవాలని జిల్లా వ్యవసాయాధికారిణి పి.సత్యవాణి తెలిపారు. మండలంలోని వేగూరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు సుభాషిణి, కోటీశ్వరి, కృష్ణకుమారి, రైతులున్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని ఆలూరుపాడు, రామన్నపాలెం రైతు సేవా కేంద్రం పరిధిలో కోవూరు ఎడిఎ సుజాత ఆధ్వర్యంలో పోలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్‌ఎస్ లక్ష్మి, వ్యవసాయ విస్తరణ అధికారి పి.వెంకట్రావు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు కెవి పృథ్వీ, ఆర్.నీహారిక పాల్గొన్నారు.

త్వరలోనే సమస్యలకు పరిష్కారం


ప్రజాశక్తి-కోవూరు



కోవూరు పంచా యతీ పరిధిలోని దొమ్మర పాలెం, సాయిబాబా మందిరం వీధిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానికులు పంచాయతీ కార్యదర్శికి తెలియజేశారు. ఆ ప్రాంతాల్లో కొంతకాలం నుంచి వర్షాకాలంలో డ్రెయినేజీ కాలువలు నీళ్లు వెళ్లక, అనేక సమస్యలు వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశాలతో కోవూరు గ్రామపంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించాలని కోరారు. ఈ సమస్యలను త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీనిచ్చారు. బూత్ కన్వీనర్ నాటకరాణి వెంకట్, సెక్షన్ ఇన్‌ఛార్జులు మన్నేపల్లి బాబు, మన్నేపల్లి రాజేష్, మన్నేపల్లి శంకర్, మన్నేపల్లి రమేష్, మన్నేపల్లి విజయ్ కుమార్, పొంగూరు సుబ్రహ్మణ్యం, షేక్ సాదిక్ తదితరులున్నారు.

నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం



: ఆహార పదార్థాలు విక్రయించే హోటళ్లలో ఇతర దుకాణాల్లో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్ అధికారులు అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ పాల్గొనగా మంగళవారం హోటల్ యజమానులకు అవగాహన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫుడ్‌సేఫ్ కంట్రోల్ అధికారి వెంకటేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో హోటళ్ల యజమానులు, ఇతర ఆహార పదార్థాల దుకాణదారులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పలుచోట్ల రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని అన్నారెడ్డిపాలెం గ్రామంలో మంగళవారం తహశీల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. గ్రామ ప్రజలు వారి సమస్యలను అర్జీల రూపంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రెవెన్యూ సదస్సులో సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : కావలి ఆర్‌డిఒ వంశీకృష్ణ మంగళవారం మంగళవారం గండవరంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీసర్వేలో జరిగిన పొరపాట్లను ఈ రెవెన్యూ సదస్సులు ద్వారా రైతులకు సరి చేస్తామన్నారు. రెవెన్యూ సదస్సులకు వచ్చిన అర్జీలను ఆయన పరిశీలించారు. సదస్సులో వీడియో అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మండల సర్వేయర్‌లు శ్రీలత, విఆర్‌ఒ, విలేజ్ సర్వేయరు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : మండలంలోని తరుణవాయి సచివాలయంలో డిప్యూటీ తహశీల్దార్ సంధ్య రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వారి నుండి అర్జీలు స్వీకరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ రాజ నారాయణ, టిడిపి నాయకులు బాణా శ్రీనివాసులురెడ్డి, రాజేష్ రెడ్డి, టిడిపి ఎస్‌సిసెల్ నాయకులు ఉక్కాల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని చిరమన గ్రామంలో రెవెన్యూ సదస్సు డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. కొత్తగా పాస్ పుస్తకాల కోసం 6మంది రైతులు, ఎఫ్ లైన్ పిటిషన్ కోసం ఒక అర్జీ సమర్పించారు. సదస్సులో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మస్తాన్ వలీ, విఆర్‌ఒ కృష్ణయ్య, రైతులు పాల్గొన్నారు.

కేన్సర్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కావలి



స్థానిక క్రిస్టియన్ పేట 2వ లైన్‌లో "సార్డ్స్ " స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా సార్డ్స్ సభ్యులకు, సెక్స్ వర్కర్లకు మాదక ద్రావ్యాల వాడకం, కాన్సర్ వ్యాధిని అరికట్టడం, వాటి నియంత్రణలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. అడ్వాన్స్‌డ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కౌన్సిలింగ్ అండ్ హ్యూమన్ రిలేషన్స్ అఫ్ ఇండియా, పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ అఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ ఎం.టైటస్ నిర్మల్ కుమార్, కన్యా కుమారిల తరుపున డ్రగ్స్, మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలను నేటి యువత విచ్చలవిడిగా ఉపయోగిస్తూ, వారి భవిష్య త్తును ఏ విధంగా పోగొట్టుకుంటుం టారో, దానివల్ల వ్యక్తిగత వినాశనం, సామాజిక విధ్వంశం ఎక్కువగా జరుగుతుందన్నారు. విద్యార్థులు, యువత డ్రగ్స్ వల్ల వారి చదువులను ముగించి, జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. కేన్సర్ హాస్పిటల్ కౌన్సిల్లర్ డాక్టర్ "కన్యాకుమారి మాట్లాడుతూ కేన్సర్ ఏవిధంగా వస్తుంది, దానిని ఎలా నివారించ వచ్చో తెలియజేశారు. కార్యక్రమంలో సార్డ్స్ ప్రాజెక్ట్ మేనేజర్ రూత్ బెనోమీ, అనిల్ పాల్గొన్నారు. క్రిస్మస్ సందర్భంగా దాదాపు 100 మంది ట్రాన్స్‌జెండర్లు, సెక్స్ వర్కర్లకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా టైటస్ నిర్మల్ కుమార్ చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు.